తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
11 జనవరి 2025
పేజీలు : 08

# పాలకుర్తి..అంతర్గాం మండల ప్రభుత్వ అధికారులతో సమీక్ష..

- ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారికి అందించాలి..
- రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి:
పాలకుర్తి..అంతర్గాం మండల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో పాలకుర్తి..అంతర్గం మండలాల అధికారులతో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండల పరిధిలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అమలు అవుతున్న 6 గ్యారెంటీల లబ్ధి పొందుతున్న ప్రజల ఆలోచన విధానం ఏవిధంగా ఉంది, అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం అవుతున్న తరుణంలో అర్హులైన పేదల అందరికి సంక్షేమ పథకాలు అమలు విషయంలో పకడ్బంధీగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ అధికారులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అదేవిధంగా గ్రామాల



ప్రజలు, మండల స్థాయి నాయకులు సమస్యలపై అధికార కార్యాలయానికి అభివృద్ధి కార్యక్రమాల విషయంలో విచ్చేస్తే పూర్తి స్థాయిలో సహకరించి పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండు మండల ఉన్నత అధి కారులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు జరిగినాయి.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సతీ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరూ కలిసి వైకుంఠ ఏకాదశి సేవ జరిపించడం అయినది భక్తులందరూ కూడా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుంది ఈ భక్తుల తాకిడికి అనుగుణంగా దేవాలయ అభివృద్ధి జరుగుతున్నదని ఆ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్, కోటగిరి శ్రీకాంత్, రాజ్ కుమార్, సురేష్, రాజ ప్రసాద్, శివ ప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా..

- జాగ్రత్త..పోలీస్ సూచనలు పాటించండి..
- స్వీయ రక్షణకు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది..
- రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక..



**గోదావరిఖని, జనంసాక్షి:**
సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ప్రకటన లో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

**ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:**
ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్‌లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించు కోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసు కొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కన బడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి

మిగతా 2లో..

# రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ(జనంసాక్షి):
వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని వేకువజామునే కలిసి దర్శించు కున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.



మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారు. ధనుర్మాసంలో సూర్యుడు ధనస్సు లోకి ప్రవేశించిన సమయంలో వచ్చిన ఏకాదశిని వైకుంఠ ఏకాదశి చేరుకోవడం జరుగుతుందని అన్నారు.భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఈ అనంతరం స్వామివారి పల్లకి సేవ పెద్ద సేవలో పాల్గొని తరించారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టత ప్రవచన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఆయన రోజు కొలవడం వలన పుణ్యఫలాలు లభిస్తాయని తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# నకిలీ ధృవపత్రాలతో చెలామణి అవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




బిచ్కుంద జనవరి (జనంసాక్షి)
నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగం సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయురాలుగా చెలామణి అవుతుండడం గమనార్హం. అంతేగాకుండా ఉపాధ్యాయ శిక్షణ తీసుకుంటు న్నప్పుడు పాసైన టెట్ మార్కులతో జాబ్ సాధించిన వాళ్ళు కోకొల్లలు. అయినా చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం. నకిలీ డిగ్రీల ఆధారంగా ఉపాధ్యాయుల పదోన్నతి విద్యా వ్యవస్థ సమగ్రతకు మరియు తత్ఫలితంగా సమాజానికి తీవ్ర ముప్పును కలిగిస్తుంది. అధ్యాపకులు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడానికి మోసపూరిత ఆధారాలను పొందినప్పుడు మరియు ఉపయోగించి నప్పుడు, అది బలమైన విద్యా ఫ్రేమ్ వర్క్ పై ఆధారపడిన పునాదిని నాశనం చేస్తుంది. మొదటిగా, ప్రమోషన్‌లను పొందేందుకు నకిలీ డిగ్రీలను ఉపయోగించడం విద్యా సంస్థలు, నిర్వాహకులు మరియు విద్యార్థులను మోసం చేస్తుంది. ఇది ఉపాధ్యాయుని అర్హతలు, నైపుణ్యం మరియు అనుభవంపై తప్పుడు అభిప్రాయాన్ని సృష్టిస్తుంది. ఈ మోసం విద్యా మరియు వృత్తిపరమైన పురోగతిని నియంత్రించే మెరిట్-ఆధారిత వ్యవస్థను బలహీనపరుస్తుంది. నిజమైన నైపుణ్యాలు, కష్టపడి పనిచేయడం మరియు అంకితభావం పక్కన పెట్టబడ్డాయి, వారి ఆధారాలను తారుమారు చేసే వారికి అన్యాయమైన ప్రయోజనాలకు దారి తీస్తుంది, తరచుగా మరింత అర్హులైన అభ్యర్థుల ఖర్చుతో, ఈ అభ్యాసం యొక్క హానికరమైన ప్రభావాలు విద్యా పర్యావరణ వ్యవస్థ అంతటా

మిగతా 9లో..

## సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా..

ఊద్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు.

## రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని స్టడీ హబ్ గా చేస్తా

### - విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే



రామగుండం, జనంసాక్షి:
రామగుండం నియోజకవర్గాన్ని స్టడీ హబ్ గా ఏర్పాటు చేయటమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. రామగుండం పట్టణంలోని జిల్లాపరిషత్ హై స్కూల్లో శుక్రవారం విద్యార్థులతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అయన గాలి పాఠాలు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల విద్యార్థినేనని. ఈ పాఠశాలలో విద్యానభ్యసించిన చాలామంది గొప్ప స్థాయిలో ఉన్నారని అన్నారు. రెండున్నర కోట్ల వ్యయంతో స్కూల్ లో అదనపు భవనం నిర్మిస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజా ప్రభుత్వం అన్ని రకాల విద్యావకాశాలు కల్పించిందని. ఇక్కడ మెడికల్ కాలేజీతో పాటు. ఇతర మెడికల్ కోర్సులను సైతం తీసుకువస్తున్నామన్నారు.సంక్రాంతి సందర్భంగా అన్నివర్గాల ప్రజలతో పాటు. రైతులు. రైతు కూలీలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ప్రజా ప్రతినిధులు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక

నిజాంసాగర్ జనవరి 10 (జనంసాక్షి)
ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో7,8,9 తేదీలలో నిర్వహించిన జాతీయస్థాయి ఇన్స్పైర్ పోటీలు నిర్వహించగా అచ్చంపేట మోడల్ స్కూల్ విద్యార్థి ఆకాష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కార్తీక సంధ్య తెలిపారు. ప్రదర్శనలో ఆకాష్ విత్తనాలు నాటే నూతన యంత్రాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. దీంతో మంత్రి దామోదర రాజనర్సింహ విద్యార్థి ఆకాష్ ను అభినందించారు. శుక్రవారం నాడు పాఠశాల ఆవరణలో విద్యార్థిని. గైడ్ టీచర్ జైపాల్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు.

## డివిజన్ అభివృద్ధి కోసం చేపట్టే దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి..

### - 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత

రామగుండం, జనంసాక్షి:



కాంగ్రెస్ ప్రభుత్వం.అధికారుల నిర్లక్ష్యంతో రామగుండం మున్సి పల్ కార్పొరేషన్ లోని డివిజన్ లు అభివృద్ధికి నోచుకోవటంలేదని. ప్రభుత్వ నిర్లక్షాన్ని నిరసిస్తూ త్వరలో రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టబోయే దీక్షలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలనీ. 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత హరి శుక్రవారం ప్రకటనలో కోరారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలుగా వంద కోట్ల నిధులు మంజూరయ్యాయని. ప్రభుత్వం నిర్లక్ష్యంతో కాలనీలలోని రోడ్లు. డ్రైనేజిలు. తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంతున్నారని పేర్కొన్నారు



## కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం

### ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే,.

### కుటుంబస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

గాంధారి జనంసాక్షి



ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండల పోతంగల్ కలాన్ గ్రామానికి చెందిన సితాయిపల్లి సాయిలు తండ్రి బాలయ్య (36) మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. అత్యవసర చికిత్స నిమిత్తమై మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, సంప్రదించగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మాట్లాడి చేర్పించారు. సాయిలు బీద పరిస్థితిని అర్థం చేసుకుని అతని చికిత్సకయ్యే ఖర్చును ఎమ్మెల్సీ కవిత, ద్వారా రూ.1,50,000/-ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు. ఈ ఎల్ ఓ సి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిమ్స్ ఆసుపత్రి వెళ్లి పేషంట్ కుటుంబ సభ్యులకు గాంధారి మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు, సాయిలు, ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే సురేందర్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు, ఎమ్మెల్సీ కవితకు మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి రాజు, నాగులూర్ సాయిలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరు..ప్రవర్తన..క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ సేకరణ..

### - స్కాన్ చేసి పోలీస్ సేవలపై ప్రజాభిప్రాయం తెలపండి..

గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుదారులు, బాధితులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రవర్తన, స్పందించిన విధానం, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ పద్ధతిని గురువారం డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి ఈ క్యూఆర్ కోడ్ పద్ధతిని ప్రారంభించారు.డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించారు.రామగుండం పోలీస్ కమీషనరేటు పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ క్యూఆర్ కోడ్‌కు సంబంధించిన పోస్టర్‌లను పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి అధికారులకు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలి.ప్రతి పోస్టర్ 3 సైజ్ లో ఉండాలి.పోలీస్ స్టేషన్ గేట్‌లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్ స్టేషన్ వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలి.క్యూఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన/వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత పోలీసు స్టేషన్ వహించాలి. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌లు కనిపించేలా మరియు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలి.ప్రజలకు సులభంగా కనిపించే/సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ళ వద్ద, జనసమీకరణ ఉన్నదే ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలి.ప్రజలు, ఫిర్యాదుదారులు,బాదితులు తమ అభిప్రాయాన్ని ఈ క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా తెలియచేయడం కోసం కమీషనరేట్, డిసిపి, ఎసిపి, సర్కిల్, ప్రతి పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లు, ఫేస్ బుక్ పేజీలు, ఇన్‌స్టాగ్రామ్ మరియు ట్విట్టర్ పేజీల లో ఈ క్యూర్ కోడ్,దాని డైరెక్ట్ లింక్‌తో అప్‌డేట్‌లను అప్లోడ్ చేయాలి అని సూచించారు.



క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్ గురించి డిసిపిలు, ఎసిపిలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.క్యూఆర్ కోడ్ సంబందించిన మైంటెనెన్సు గురించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.
ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్/ తెలియజేసే అంశాలు:
ఫిర్యాదులు/ పిటిషన్, ఎఫ్ఐఆర్/ఫైర్,ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు,పాస్ పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశములు తదితరవి.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యూర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్, పాస్‌పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు

## కాంగ్రెస్ పార్టీ తోటే అభివృద్ధి కార్యక్రమాలు

### ప్రభుత్వ పథకాలు ఇంటింటా ప్రచారం

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు

గాంధారి జనవరి జనం సాక్షి
ఎల్లారెడ్డి శాసనసభ్యుడు మదన్మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలో కో అర్డినేషన్ ఆద్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న టువంటి సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే మదన్ మోహన్, అభివృద్ధి కార్యక్రమాల ను వివరిస్తున్న గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ కో అర్డినేషన్ సబ్యుల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకార్యక్రమంలో గాంధారి మండల కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, సింగసాని శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లైని రమేశ్, గాంధారి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షు లు సయ్యద్ అల్తాఫ్,గాంధారి మండల కోఆర్డినేషన్ నీల రవి, గాంధారి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగని బాబా, బోమ్మని బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరంపల్లి ఈశ్వర్ గౌడ్, గోపాల్, సయ్యద్ హైమద్, సయ్యద్ బషిర్, గాద శంకర్, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే కేటీఆర్ మీద కేసులు

**కథలాపూర్ మండలంలోని భూషణ్ రావు పేటలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రెస్ మీట్**



కథలాపూర్ జనంసాక్షి రిపోర్టర్ జనవరి 10 అక్రమ కేసులకు భయపడేది లేదు ఎన్ని ఆక్రమ కేసులు పెట్టిన తెలంగాణ ప్రజల తరుపున బీఆర్ఎస్ పోరాటం ఆగదని రేవంత్ సర్కర్ అక్ర్యమలను వైఫల్యాలను ప్రజల మధ్యలో బయట పెడుతమని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీలు అమలు చేసేంత వరకు ఉద్యమ నాయకులు మాజీ ముఖ్య మంత్రి KCR శరథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతమని మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసులను ఖండించారు లోక బాపురెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ (బ్రాండ్ ఇమేజ్ ) పెంచడానికే ఫార్ములా ఈ కార్ రేసు కేటీఆర్ తీసుకువచ్చడాని కేవలం KCR మీద కక్షతో అక్రమ కేసులు కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతుంది అని అన్నారు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దాకా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు అక్రమ కేసులు,అరెస్టులతో మమ్మల్ని బలహీన పరచలని రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర చెల్లదన్నారు. రేవంత్ రెడ్డి తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలను ప్రశ్నించినందుకే కేటీఆర్ మీద ACB, ED కేసులు పెడుతుంది అన్నారు. ఎన్ని కక్ష సాధింపు చర్యలకు రేవంత్ రెడ్డి పాల్పడినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తు వే ఉంటుమని పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వారి వెంట కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, మండల రైతు సమితి సభ్యులు బద్దం మహేందర్,పురుకుట గంగారెడ్డి,సూర్నేని వినోద్ రావు తదితరులు ఉన్నారు.



## కథలాపూర్ మండలంలోని ఎంపీయుపిఎస్ పోసానిపేట స్కూల్లో సంక్రాంతి సంబరాలు

కథలాపూర్ జనం సాక్షి జనవరి 10

సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎంపీ యుపిఎస్ పోసానిపేట పాఠశాలలో ముందస్తుగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను అందించడం జరిగింది. మొదటి బహుమతి చిలుక ప్రజ్ఞ రెండవ బహుమతి గుగ్గిల కృతిక తృతీయ బహుమతి బీష సాన్విక గెలుపొందారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండేటి రవికుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రజిని శిరీష పద్మలత అన్నపూర్ణ కరుణాకర్ విజయ్ కుమార్ సుమన్ పాల్గొన్నారు.

## త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట్,జనవరి 10 జనంసాక్షి:

మండలంలోని తాండూరు గ్రామంలో గల అతి పురాతనమైన శైవ క్షేత్రమైన త్రిలింగ రామేశ్వర ఆలయం అభివృద్ధి కొరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దేవాదాయ శాఖ నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించిన నేపథ్యంలో కృతజ్ఞతగా తాండూరు త్రిలింగ రామేశ్వర దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేరు మీద ప్రత్యేక అభిషేకాలు అర్చనలు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇంతటి విశిష్టత కలిగిన దేవాలయాన్ని కాపాడాలని ఉద్దేశంతో దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,గతంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట ఇచ్చిన విధముగా దేవాదాయ శాఖ తరపున కోటి రూపాయల నిధులు మంజూరు చేయించడం ఆపరమ శివునిపై తనకున్న ప్రేమను చాటుకున్నారన్నారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును పరమశివుడు చల్లగా దీవించాలని అదేవిధంగా మరింత ఉన్నత స్థాయిలో ఆలయ అభివృద్ధికి సహకరించే విధంగా మంచి పదవులు ప్రసాదించాలని శివుని కోరినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసురెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు సంజీవులు, కృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి, రవిగౌడ్,మధు, సన్నీ,హనుమంత్ రెడ్డి, సాయిలు, లింగం,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంగం నూతన కార్యవర్గం ఎన్నిక 2025



కథలాపూర్ జనం సాక్షి జనవరి 10

కథలాపూర్ మండలంలోని చింతగుంట గ్రామంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: రాంపెల్లి విజయ్ ఉపాధ్యక్షులు: వంగ రవీందర్ కోశాధికారి : చిలుక శ్రీనివాస్ దైవశెట్టి: అన్నం పెద్ద లింబాద్రి వీరిని ఎన్నుకోవడం జరిగింది సంఘ సభ్యులు ఎంబేరి వ్యాస మహర్షి జక్కని శ్రీహరి అన్నం శ్రీనివాస్ చిప్ప శ్రీనివాస్ కిషన్ అన్నం స్వామి గుండేటి రామాంజనేయులు మధు ప్రసాద్ రమేష్ మేకల గంగ లక్ష్మి శ్రీలత అర్చన కట్ట రాజ్యలక్ష్మి అందరూ పాల్గొన్నారు నూతన కార్యవర్గానికి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి స్వీట్ లు పంపిణి చేసుకున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిజాంసాగర్ జనవరి 10 (జనంసాక్షి)

నిజాంసాగర్ మండలానికి మండలానికి చెందిన పలు గ్రామాలకు చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు. శుక్రవారం నాడు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన నలుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అలాగే మల్లూరు తాండకు చెందిన వారికి చెక్కులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు సరియైన సమయంలో ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, మల్లూరు తాండ కాంగ్రెస్ నాయకులు మీనా సింగ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



నాగిరెడ్డిపేట్,జనవరి 10 జనం సాక్షి

మండలంలోని తాండూర్,అక్కంపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు 6 గ్యారంటీల గురించి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ప్రజలకు వివరించారు.అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జనవరి 26 తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డుల్లో పేర్లు మార్పులు చేర్పులు చేయడం జరుగుతుంద న్నారు.అలాగే రైతు భరోసా నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేస్తారన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన పథకాలను గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటి కృష్ణయ్య,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,సీనియర్ నాయకులు సంజీవులు,బండ బాబు,కృష్ణారెడ్డి,విక్రాంత్ రెడ్డి,రవి గౌడ్,సన్నీ,చింటూ,హనుమంత్ రెడ్డి,పీర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

నాగిరెడ్డిపేట,జనవరి 10 జనం సాక్షి

మండలంలోని గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలలో మకర సంక్రాంతిని ఘనంగా నిర్వహించారు.బాలికా విద్యార్థులు రంగురంగుల అందమైన రంగోలీలను వేశారు.మరియు అబ్బాయిలు గాలిపటాలు ఎగరేయడం పోటీలో పాల్గొన్నారు.ఉత్తమ రంగోలీ,గాలిపటాలకు బహుమతులు అందజేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు.భోగి మంటలు నిర్వహించబడ్డాయి మరియు విద్యార్థులు దాండియా ఆడారు.అన్ని కార్యక్రమాల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా,ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ ఉపాధ్యాయులకు,విద్యార్థులకు,తల్లిదండ్రులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నలుమాచు ప్రభాకర్

మంథని, (జనంసాక్షి) : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మంథని పట్టణ కేంద్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలుమాచు ప్రభాకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు చేతుల మీదుగా ప్రభాకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ప్రభాకర్ గతంలో నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓసి జెఏసి జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఇటీవల వైశ్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నల్మాస్ ప్రభాకర్ మాట్లాడుతూ. . మన ప్రాంతంలో వినియోగదారులు వ్యాపార వాణిజ్య దారుల దగ్గర వినియోగదారులు కొన్ని సంవత్సరాల నుండి వివిధ రకాలుగా నష్టపోతున్నా గాని సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు చేయకపోవడం వలన కొనుగోలుదారులు నష్టపోతున్నారు. ఈ క్రమంలో వినియోగదారులకు ఎలాంటి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు మా సంస్థ తరఫున సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి



వినియోగదారుల పక్షాన న్యాయం జరగడానికి పోరాడుతామని తెలిపారు.



## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

### జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి ..

సిరిసిల్ల టౌన్ జనవరి 10 (జనంసాక్షి)

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడాలని జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రంపేట శివారులోని అన్వర్ కు చెందిన ఇటుక బట్టీల వద్ద శుక్రవారం వర్క్ సైట్ స్కూల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటుక బట్టీల పని కోసం వచ్చే కార్మికుల పిల్లలు వర్క్ సైట్ వద్ద లేదా దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా చూడాలన్నారు. బడి ఈడు పిల్లలతో బట్టీల వద్ద పనిచేయిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వర్క్ సైట్ స్కూల్ పిల్లలకి నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, పలకలు, బ్యాగులు ఆయన అందజేశారు. పిల్లల చదువుల కోసం కృషిచేసిన సిఆర్పి రవికిరణ్ తో పాటుగా బట్టి యజమాని అన్వర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారిని శైలజ, మండల విద్యాధికారి దూస రఘుపతి పాల్గొన్నారు.



## అస్థి పన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం..

### మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్..

జమ్మికుంట, జనవరి 10 (జనం సాక్షి): రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మున్సిపల్ ఛైర్మన్, కు వైస్ చైర్మన్ కు, పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వచించి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.





## పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు..

వేములవాడ, జనవరి 10 (జనంసాక్షి) :

వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అనుపురం, శ్రీ సరస్వతి శిశు మందిర్, సంఘమిత్ర, శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.

ఇందులో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, జ్యోతి, శ్రీదేవి, శిరోమణి, స్వరూప ఆయా పాఠశాల చెందిన ఉపాధ్యాయులు మాన్వాడ శంకరయ్య, చిలుక గట్టు, సుదేశీ కుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు



వేములవాడ గ్రామీణం, జనవరి 10 (జనంసాక్షి): జడ్.పి.హెచ్.ఎస్ హనుమాజీపేట పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించారు. పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండగలో భాగంగా భోగిమంటలు వేశారు. పండగ సంబరాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి

### దుద్దిల్ల శ్రీను బాబు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సెంటినరీ కాలనీ లో శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు ప్రజ లందరికి వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారుదుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోరు మోటరుకు మరమ్మత్తులు

### జనం సాక్షి కథనానికి స్పందన..



నిజంసాగర్ జనవరి 10 (జనంసాక్షి) నిజాంగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో 'నీటి కటకట' అనే కథనం జనంసాక్షి పత్రికలో ఇటీవల ప్రచరితం అవ్వగా కథనానికి స్పందించి పంచాయతీ కార్యదర్శి శుక్రవారం నాడు ఆ కాలనీలో సింగిల్ ఫేస్ బోరు మోటర్ ను మరమ్మతులు నిర్వహించి కాలనీవాసులకు నీటి వసతిని కల్పించారు. లో వోల్టేజ్ సమస్య వల్ల తరచూ సింగిల్ ఫేస్ మోటార్లు పాడవుతున్నాయని ఆయన అన్నారు. పంచాయతీలో బడ్జెట్ లోటు కారణంగా పలు అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని పంచాయతీ కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లోనూ రాణించాలి : దుద్దిల్ల శ్రీనుబాబు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభావతి శ్రీపాద రావు స్మారకార్థం మంథని డివిజన్ స్థాయి టికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి శ్రీను బాబు, ఆర్ జి 3 జిఎం సుధాకర్ రావు లు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా శారీరక ధృడత్వం, మానసికోల్లాసం కలిగించే క్రీడల్లో పాల్గొనాలన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందూర్ హైస్కూల్ లో రహదారి భద్రత సదస్సు





బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) : రోడ్డుపై ప్రయాణం చేసే ప్రజలు హెల్మెట్ ధరించడం, కారులో సీటు బెల్టు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని, బోధన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఇందూర్ హైస్కూల్ లో శుక్రవారం నాడు జరిగిన జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు - 2025. అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలందరు తమ తల్లిదండ్రులకు బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, జాగత్తగా తిరిగి రావాలని కోరుకోవాలన్నారు. బోధన్ యంవిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల ప్రతీయేట మన దేశంలోనే లక్షలాది మంది. రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, ఇది ప్రపంచ యుద్ధాలలో కాని, కరోనా సమయంలో కాని, ప్రాణాలు కోల్పోయే వారికంటే ఎంతో ఎక్కువ అని అన్నారు. మైనర్లు ఎవరు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని అటువంటి వారికి జైలు శిక్షే కాకుండా 25000 వేల రూపాయల ఫైన్ కూడా విధిస్తారని, వాహనం ఇతరులవైతే వాహన మజమానికి కూడా శిక్ష ప్రడుతుందని వివరించారు. బోధన్ టౌన్ సీఐ వేంకట నారాయణ మాట్లాడుతూ, అనేక సందర్భాలలో కొంత మంది వాహనం నడుపుతూ సెలిఫోన్లో మాట్లాడుతారని, హెడ్ ఫోన్స్ పెట్టుకొని డ్రైవింగ్ చేస్తారని, ముగ్గురు లేక అంతకన్నా ఎక్కువమంది ఒకే బైకుపై ప్రయాణిస్తారని ఇది అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. తలిపారు. బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ మాట్లాడుతూ, అందరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, రాంగ్ రూట్ లో వెళ్ళడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసి అతివేగంగా వెళ్ళడం ద్వారా ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని అన్నారు. మన ప్రాణం ఎంతో విలువైనదని, జాగ్రత్తగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరుకోవడం ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులందరూ నేడు తాము అవగాహన సదస్సులో తెలుసుకున్న విషయాలన్నింటిని తమ కుటుంబ సభ్యులందరికి వివరించి ప్రమాదాలను నివారించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిని చైతన్య పరిస్తే సురక్షిత ట్రాఫిక్ సమాజాన్ని ఏర్పరచవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. యస్ రామా రావు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్ చార్జి కె. స్వాతి, ఉపాధ్యాయ. బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, ట్రాఫిక్, పోలిస్, రవాణా శాఖల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ రజిత యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ మాణిక్ రజిత యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ఆవరణలో ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. పండుగను పురస్కరించుకొని మహిళలు ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని మాణిక్ రజిత యాదవ్ కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు సైతం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## జగన్ గురుజీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన




బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) :

విద్య అనేది జీవితంలో ఒక భాగం కావాలని, గురువులను గౌరవించడం గురువులను తల్లిదండ్రులను గౌరవించడం అనేది ఒక లక్షణంగా అలవర్చుకోవాలని పూజ్యశ్రీ జగన్ గురూజీ స్పష్టం చేశారు. శుక్రవారం హాస్టల్ పేరెంట్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. వినోదం స్నేహితులు పేరిట తల్లిదండ్రులను చూసే బాధ్యతను విద్యార్థులు భవిష్యత్తులో మర్చిపోరాదన్నారు. తమ చదువు సమాజానికి ఉపయోగపడాలని, అదే వారి జీవిత ధ్యేయం కావాలన్నారు. యోగా జ్ఞానం ధ్యానం తదితర అంశాలను ప్రజల్లోకి ముఖ్యంగా విద్యార్థులకు తీసుకెళ్ళేందుకు తాను త్వరలో ఉచిత సంచార ప్రక్రియను ప్రారంభించనున్నట్లు జగన్ గురూజీ తెలిపారు. శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన గ్రాండ్ పేరెంట్స్ డే మరియు హాస్టల్ పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థుల యొక్క అమ్మమ్మ తాతయ్యలను నాయనమ్మ తాతయ్యలను సన్మానించి వారిచే ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ దంపతులు, చక్రవర్తి మేనేజర్ దంపతులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు బిఎస్పీ పార్టీ సిద్ధం

### బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

వీర్నపల్లి, జనవరి 10 (జనంసాక్షి):

తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు బిఎస్పీ నాయకులు సిద్ధంగా ఉన్నారని బిఎస్పీ పార్టి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు. వీర్నపల్లి మండలం లో బిఎస్పీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించిన సందర్భంగా మండల అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతు గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలైన బహుజన సమాజానికి రాజ్యాధికారం అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను తయారు చేస్తున్నట్టు తెలిపారు. స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడుస్తున్న బహుజన సమాజానికి రాజ్యాధికారం అందని ద్రాక్షగానే మిగిలిందని తెలిపారు. ఓట్లు మావి సీట్లు మీవా అనే మాన్యశ్రీ కాన్షీరాం నినాదంతో బహుజన సమాజాన్ని జాగృతం చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగం అమలు కావాలంటే మన ఓట్లు మనం వేసుకొని రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు . మహనీయులు మహాత్మా ఫూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలైన రాజ్యాధికారమే ఎజెండాగా సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం అని రాజ్యాధికారం సాధించి తీరాలని బహుజన సమాజాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శంకర్, దోమకొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



వీర్నపల్లి, జనవరి 10 (జనంసాక్షి): వీర్నపల్లి మండలం అంబేడ్కర్ నగర్ ఎంపిపీఎస్ స్కూల్, గర్జనపల్లిలో అంగన్వాడి మొదటి సెంటర్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గులు, సాంప్రదాయ దుస్తులు, సాంస్కృ తిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు సంపత్, అంగన్వాడి ఉపాధ్యాయురాళ్ళు వినయ కుమారి, విధ్యార్థులు ఉన్నారు.



## రాజన్న దర్శనం చేసుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :

మాజీమంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులుతో కలిసి రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని రాజన్నను కోరుకున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్ చిన్న, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని కలిసిన ఆర్టిజన్లు



బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని శుక్రవారం ఆర్టిజన్లు కలిసి తమ సమస్యను విన్నవించారు. రాష్ట్ర ఆర్టిజన్ జేఏసీ, నిజామాబాద్ జిల్లా జేఏసీ తరఫున ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అని కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పూర్తిగా దీనిపై అవగాహన ఉందని, దీనిపై చర్చ జరుగుతుందన్నారు. క్యాబినెట్లో సెక్రటేరియన్లతో మాట్లాడడం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం ఆర్టిజన్ల సమస్యను వివరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఛైర్మన్ సుజాత్ అలీ, రవికిరణ్, వైస్ ఛైర్మన్ గుంటి రాములు, ఆరిఫ్ ఖాన్, రాష్ట్ర కన్వీనర్ వజీర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుండి హజరత్ మీరా శే ఖాద్రి హలై దర్గా ఉర్సు ఉత్సవాలు..



గంభీరావుపేట జనవరి 10 (జనం సాక్షి): గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో దర్గా, ఉరుసు ఉత్సవాలు రేపటినుండి మొదలవుతాయని దర్గా పూజారి అబ్దుల్ రహీం, తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అమిద్ దర్శించుకుని వారు మాట్లాడుతూ 11. రోజున మధ్యాహ్నం 4 గంటలకు అబ్దుల్ రహీం పూజారి ఇంటి నుండి గంధం వీధుల గుండా ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 12వ రోజున ఉర్సు ఉత్సవాలు వివిధ జిల్లాల కరీంనగర్ కామారెడ్డి నిజాంబాద్ హైదరాబాద్ మెదక్ సిద్దిపేట పరిసర ప్రాంతాల నుండి మండలాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం దాతల సహకారంతోనిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు . ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కదాతలకు ఆ దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని పూజారి అబ్దుల్ రహీం ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయగలరని చెప్పారు.

# ఆయ కట్టుకు నీరందించాలని రైతుల నిరసన

చొప్పదండి, జనవరి 10 (జనం సాక్షి): మండలంలోని రేవెల్లి మినీ ట్యాంక్ బండ్ నుండి రాగంపేట, రేవెల్లి, చిట్యాలపల్లి గ్రామాల ఆయకట్టుకు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్లంపల్లి పైపులైనుండి మినీ ట్యాంక్ బండ్ చెరువు నుండి నీరు పుష్కలంగా ఉండేదని, ఆ నీరు ద్వారా ఆయకట్టుకు నీరు అంది సాగు చేసుకున్నామని అన్నారు. చెరువులో ఇప్పుడు నీరు లేకపోవడంతో చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని మీది గ్రామస్తులు మోటార్లు పెట్టుకొని సాగు చేసుకోవడం వలన కింది గ్రామాల ఆయకట్టుకు నీరు అందక పంటలు సాగు చేసుకోవడానికి ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన చెందారు. అలాగే చెరువులో నీరు లేక చెరువులో చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు ఆవేదన చెందారు. ఇటీవల కరీంనగర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించు కోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే మినీ ట్యాంక్ బండ్ చెరువు నింపి ఆయకట్టుకు నీరు అందించాలని, నీరు అందించే వరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ నవీన్ కుమార్ కు మినీ ట్యాంక్ బండ్ లో ఉన్న మోటార్లను తొలగించి చెరువులు నింపాలని చిట్యాలపల్లి, రాగంపేట,



రేవెల్లి గ్రామస్తులు రైతులు ర్యాలీగా వచ్చి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామస్తులు రైతులు, రాగంపేట మత్స్యకారులు పాల్గొన్నారు.



## ముందస్తు బాలికల పాఠశాలలో ముగ్గుల పోటీలు..

గంభీరావుపేట జనవరి 10 (జనం సాక్షి)
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలతో పాటు, ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయురాలు, చంద్రకళ, పద్మాదేవి ఆధ్వర్యంలో, కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాలుగా, వివిధ రంగులతో అందంగా ముగ్గులు వేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మా దేవి మరియు చంద్రకళ, ఉపాధ్యాయులు అశోక్, కృష్ణ హరి,రాజశేఖర్, వేణుగోపాల్,భాను రేఖ,మరియు జ్యోతి పాల్గొన్నారు దీనికి న్యాయ నిర్ణేతలుగా రమా మేడం గారు లతా మేడం వ్యవహరించారు ఇట్టి కార్యక్రమానికి ప్రధాన ఆహ్వానితులుగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి, జనవరి10 (జనం సాక్షి):
పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాలలో, సిద్దార్థపాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ముగ్గులపోటీలలో విద్యార్థులు రంగులతో వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. సిద్దార్థ పాఠశాలలో సంక్రాంతి పండగ విశిష్టతను తెలుపుతూ చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి, క్రిష్ణవేణిటాలెంట్ పాఠశాల కరస్పాండెట్ పద్మాకర్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా ముగ్గుల పోటీలు, సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పల్లెసంస్కృతిని ప్రతిబింబిస్తూ ముగ్గులు వేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 7ఏళ్ల చిన్నారిపై అఘాయిత్యం..

◆పోలీస్ ల అదుపులో నిందితుడు.. ◆ ఫోక్సో కేసు నమోదు..

లక్ష్మీదేవిపల్లి, జనవరి 10(జనంసాక్షి):
చాక్లెట్ ఇస్తానని నమ్మబలికి అభం శుభం తెలియని ఓ చిన్నారిపై ఓ దుర్మార్గుడు.. అఘాయిత్యం కి పాల్పడిన సంఘటన లక్ష్మీదేవి పల్లి మండలం లోని ప్రశాంతి నగర్ విశ్వరూప థియేటర్ వెనక ఓ ప్రైవేట్ కాలేజీ కి సంబంధించిన శ్రీకాంత్ కి చెందిన మెస్ లో గురువారం రాత్రి చోటు చేసుకుంది.. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గత కొన్నాళ్లుగా మెస్సులో కుకింగ్ సెక్షన్లో పనిచేస్తున్న ఓ కుటుంబం అక్కడే నివాసం ఉంటున్నారు. అదే మెస్ కుకింగ్ సెక్షన్లోలో ఆ వ్యక్తి పని చేస్తున్నాడు. అదే సమయంలో అందరూ వేరువేరు గదుల్లో పనులు చేసుకుంటున్నారు. అక్కడే ఉంటున్న చిన్నారి పై కన్నేసిన కిచకుడు చాక్లెట్ ఇస్తానని నమ్మ బలికి వేరే రూమ్ లోకి బాలిక ను తీసుకెళ్లాడు. నోరు మూసి అదును చూసి చిన్నారిపై అఘత్యం పాల్పడ్డాడు..ఎం జరుగుతుందో తెలుసుకోలేని స్థితిలో ఉన్న చిన్నారి అరుపులు వేయడంతో నిందితుడు అక్కడే దొరికాడు. నిందితుడిని దేహశుద్ధి చేసిన . చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్ ఐ రమణా రెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకొని.. నిందితున్ని అదుపులో తీసుకున్నారు.. పూర్తి వివరాలతో విచారణ చేసి . నిందితుడు పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.చిన్నారి ని వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జానకంపేట్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎడపల్లి మండలం జానకంపేట్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు పాఠశాలను రంగుల ముగ్గులతో అలంకరించడం, పతంగులను ఎగరవేయడం జరిగింది. భోగిమంటలు వేసి విద్యార్థులందరూ అందులో సంతోషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జోన్స్ మాట్లాడుతూ, విద్యార్థులకు సంక్రాంతి యొక్క ప్రాముఖ్యాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, సాదిక్, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, శిరీష, కృష్ణవేణి, అరుణ రాణి, భవాని, జయప్రద, తిరుమల్, సింధు, వసంత, స్రవంతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల రైతులకు ఇట్టి గోదాం ఎంతగానో ఉపయోగ పడుతుంది

నూతన గోదాం నిర్మాణానికి స్థలం చదును పనులను ప్రారంభించిన డీసీసీబీ డెరైక్టర్ గిర్దవర్ గంగారెడ్డి



బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) :
బోధన్ మండలంలోని ఆమ్దాపూర్ సహకార సంఘం చైర్మన్, డీసీసీబీ డెరైక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి ఆద్వర్యంలో నూతనంగా మంజూరైన గోదాం నిర్మాణం స్థలంలోని ముళ్ళ పొదలను తొలగించి, జేసిబితో శుక్రవారం భూమి చదును పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్దాపూర్ సొసైటీలోని రాజీవ్ నగర్ తాండ, ఊట్ పల్లి, అమ్దాపూర్, ఏరాజ్ పల్లి గ్రామాల రైతులకు ఇట్టి గోదాం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వివిధ గ్రామాల చిన్న, సన్నకారు రైతుల వడ్లు ఆరబెట్టుకోవడానికి ప్లాట్ ఫాం కూడా నిర్మిస్తున్నట్లు అయన తెలిపారు. నూతన గోదాం నిర్మాణానికి రైతుల వద్ద నుండి కొనుగోలుకై 2 ఎకరాల స్థలాన్ని నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ ద్వార 12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా పాత సొసైటీ గోదాం వద్ద సమావేశం హాలు నిర్మాణం, రాజీవ్ నగర్ తాండలో 250 మెట్రిక్ టన్నుల మినీ గోదాం పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని అన్నారు. త్వరలోనే గోదాం, సమావేశం హాలు ప్రారంభోత్సవానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగానే నూతనంగా నిర్మించిన సమావేశం హాలు, గోదాంను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, సొసైటీ వైస్ చైర్మన్ బోయి తిరుమలేశ్, డైరక్టర్లు, పోతన్న, చిన్న సాయిలు, కుర్మ రాజు, రతన్ నాయకులు సుమన్ గుప్తా, సుదర్శన్, నమిళ్ల సాయి, లక్ష్మణ్ గౌడ్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేకుండా పాఠాలు బోధించాలి

నాగిరెడ్డిపేట్,జనవరి 10 జనం సాక్షి
మండల కేంద్రంలోని స్టాన్ ఫోర్డ్ ప్రైవేట్ పాఠశాలను మండల ఎంఈఓ భాస్కర్ రెడ్డి సందర్శించి రికార్డులను,తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయు లతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులను దండించకూడదని, విద్యార్థులకు ఒత్తిడి లేకుండా పాఠాలు బోధించాలని,నైతిక విలువలు నేర్పించాలని,విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు నేర్పించి నట్లయితే విద్యార్థులు తొందరగా అవగాహన చేసుకుంటారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మతపరమైన విషయాలు రుద్ద కూడదని తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్,నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.



# కన్నుల పండుగ ముక్కోటి ఏకాదశి..



గంభీరావుపేట మండలంలోని రామాలయంలో ముక్కోటి ఏకాదశి పండుగ భక్తులతో, కిటగిరిలాడింది. ఆలయ చైర్మన్ నర్సా గౌడ్ మాట్లాడుతూ, ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉంటుందని సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు.



యైటీంక్లయిన్ కాలని పట్టణములోని పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



పిట్లంముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా ప్రవేశం,ఏకాదశి వేడుకలు నిర్వహించినట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు మారుతి రెడ్డి తెలిపారు.



మంథని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి సన్నిధిలో శుక్రవారం అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మంథని వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం స్థాయిగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుంటే అంతా శుభం జరుగుతుంది అని భక్తుల్లో ప్రధాన విశ్వాసం నెలకొంది.





## రామునిగుండాలపై ముక్కోటి ఏకాదశి వేడుకలు..

రామగుండం, జనంసాక్షి:

ఇతిహాస ప్రాముఖ్యత గల రాముని గుండాల కొండ మీదా స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామివారికీ అభిషేకం అర్చన, విష్ణు,సహస్రనామ పారాయణం నిర్వహించారు.అనంతరం ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామీ వారిని దర్శించుకున్నారు.కొండపై ఉత్సవ విగ్రహాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించబడినది.ఈ కళ్యాణములో 15 జంటలు పాల్గొన్నారు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. అనంతరం స్వామీ సన్నిధిలో శ్రీవారి సేవా మహిళా కోలాటం సభ్యులు భజనలు కోలాటములతో ఆడటం పాడటం గొప్పగా వేడుకలు నిర్వహించడము జరిగినది.ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడము జరిగినది.అనంతరం భక్తులకు అన్నదానం చేయడం జరిగినది.కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి, రవిందర్ గౌడ్, శివ ప్రసాద్, కట్కూరి నరేష్ గౌడ్, గున్నాల శ్రీనివాస్, గంగాధర్, లింగయ్య, సంజీవ్‌రెడ్డి, ఆలయ పూజారి వెంకటేశ్వర్లుచారి, నరేష్‌చారి పాల్గొన్నారు.



## సామాజిక సేవలో పెద్దంపేట వాకర్స్ బృందం..

రామగుండం, జనంసాక్షి:



అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామపరిధిలోని రైల్వే గేటు సమీప మూల మలుపు ప్రమాధాకరంగా ఉండటంతో .ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఏడాది క్రితం అంతర్గాం పోలీసుల ఆధ్వర్యంలో. మూల మలుపువద్ద భారీకెట్లను ఏర్పాటు చేసారు. కాగా ఆ బారికెట్లు చెట్ల పొదల్లో పడి ఉండటంతో. శుక్రవారం గ్రామ మార్నింగ్ వాకర్స్ బృందం సభ్యులు గ్రహించి.సామాజిక సేవలో భాగంగా భారీకెట్లను ఎదా స్థానంలో ఏర్పాటు చేశారు. కాగా బారికెట్లను ఏర్పాటు చేస్తున్న విషయాన్నీ గమనించిన వాహన దారులు. వాకర్స్ టీమ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక మధుకర్ రెడ్డి.తమ్మణ వేణి సతీష్.కొలిపాక మనోహర్ రెడ్డి.దార వేణి వెంకటేష్. మందల నరసింహారెడ్డి. గంగారపు శ్రీనివాస్ గౌడ్. టి చందు యాదవ్.గంగారపు తిరుపతి గౌడ్. బండి అశోక్ గౌడ్. కోల నారాయణ తదితరులు ఉన్నారు.

## వీహెచ్ఆర్ ఫౌండేషన్..

### - రోడ్డు ప్రమాద బాధితునికి రూ.10వేలు ఆర్థిక సాయం

రామగుండం, జనంసాక్షి:



రామగుండం నియోజకవర్గం స్థానిక 7వ డివిజన్ పరిధిలో నివాసముండే పాంచాల నరేష్ అనే వ్యక్తి, గత నెల 8వ తారీఖున రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి, అత్యవసర పరిస్థితుల్లో మంచిర్యాల్ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ రోడ్డు ప్రమాదంలో తన మిత్రుడు మరణించగా, నరేష్ మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డాడు, వృత్తిరీత్యా డిటిపి ఆపరేటర్ గా పనిచేస్తూ తన తల్లిని పోషించుకుంటున్నాడు, ఆస్పత్రిలో చికిత్స కయ్యే ఖర్చును కూడా భరించుకోలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబ దయనీయ పరిస్థితిని చూసి వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి తక్షణ వైద్య ఖర్చుల కోసం 10,000 రూపాయలను బాధిత కుటుంబానికి అందించాల్సిందిగా ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు.ఆయన ఆదేశానుసారం ఆసుపత్రిలో నరేష్ ను అలాగే తన తల్లినీ కలిసి వారిని పరామర్శించి వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) :

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారి జి. కృష్ణహరి చేతుల మీదుగా నూతన సంవత్సరము 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టిపిటిఎప్ మండల అధ్యక్షులు కదిరె శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుగా హామి ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలన్నారు. ఈ ఆవిష్కరణలో మండల ప్రధాన కార్యదర్శి, కాంబోజ సతీష్, మనోహరచారి, ఆకునూరి చంద్రశేఖర్, సిద్దంశెట్టి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, కె. రమేష్‌రెడ్డి, కుబేరస్వామి, పాముల ఆంజనేయులు, డి. శ్రీనివాస్, ఈ. శంకర్, కదిరె రమేష్‌లు పాల్గొన్నారు.

## లిటిల్ బ్లూమ్స్‌లో రంగవల్లిక పోటీలు..

గోదావరిఖని, జనంసాక్షి:



కళ్యాణ్‌నగర్‌లోని లిటిల్ బ్లూమ్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రంగవల్లిక పోటీలు నిర్వహించారు. పోషకులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణ ముగ్గులతో నిండిపోయింది. పోషకులు వేసిన ముగ్గురు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. పోషకులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంక్షేమ, బీజేపీ మహిళా మూర్చ నాయకురాలు సోమారపు లావణ్య, డాక్టర్ లక్ష్మి వాణి, భీనాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మూడు పంటల రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి

చొప్పదండి, జనవరి10 (జనంసాక్షి):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి రైతులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం రైతులను దగా చేయడమేనని, తక్షణం రైతులకు పెండింగ్ లో ఉన్న మూడు పంటల రైతు భరోసా ఒక్కో ఎకరానికి 17,500/- చొప్పున తక్షణం విడుదల చేయాలని, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏటా 12000/- రూపాయలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఈ సంక్రాంతికి ఖాతాల్లో జమ చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం తక్షణమే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం బిజెపి కిసాన్ మోర్చా చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 64 లక్షల మంది



స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని 60 శాతం మంది రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి శ్రీ బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, పట్టణ మండల రూరల్ యువమోర్చా అధ్యక్షులు చల్లా అనూష్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కాలేజీలో ఫుడ్ ఫెస్టివల్ , కైట్ ఫెస్టివల్ నిర్వహణ

గంభీరావుపేట జనవరి 10 (జనం సాక్షి):
గంభీరావుపేట మండల కేంద్రంలోని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ మరియు కైట్ ఫెస్టివల్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన డబ్ల్యూ ఈ సి, కోఆర్డినేటర్ వి.వాణి, నాస్ కోఆర్డినేటర్, పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా ల లో విద్యార్థిని లు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాల వంటకాలతో, వివిధ రుచులతో వంటకాలను తయారు చేశారు. అబ్బాయిలు ఒకరి కంటే ఒకరు అన్న విధంగా పతంగులను ఎగరవేశారు. వారందరికీ కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రకటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్డాక్టర్ ప్రభాకర్ ఎల్ క్యూ ఏసి, కోఆర్డినేటర్ వై ఆంజనేయులు డాక్టర్ టీఎస్ కేసి, కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ అది విష్ణు,మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, శ్రీనివాస్,తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మల్లాపూర్ జనవరి10 (జనంసాక్షి)
మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మెరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో, వాల్గొండా గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు వందలాది సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



## రజకులను కించపరిచేలా మాట్లాడిన చిట్టిబాబును అరెస్టు చేయాలి: రజక సంఘం

### శంకరపట్నంలో చిట్టిబాబు దిష్టి బొమ్మ దగ్ధం

శంకరపట్నం జనవరి 10 జనంసాక్షి:
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారము రజకులను కించపరిచే విధంగా మాట్లాడిన చిట్టిబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండలాధ్యక్షుడు తాడిచర్ల తిరుపతి మాట్లాడుతూ ఇటీవల ఓ టీవీ ఛానల్ డిబేట్లో రజకులను కించపరిచే విధంగా అవహేళన పరిచిన సినీ రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబును ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలని, అతడు రజక జాతికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నియోజకవర్గ కన్వీనర్ నాంపల్లి శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతికుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్లెపెల్లి కిరణ్, రాసమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి నేరెళ్ల సంతోష్, నాంపల్లి వెంకటేష్, చిర్ర సంపత్, నాయకులు కల్లెపెల్లి కనకయ్య, రాసమల్ల సమ్మయ్య, రాచర్ల వెంకటేశం, మునిగంటి ఐలయ్య, ముప్పు కూమార్, పాండ్రాల మహేష్, పావురాల రవి, నాంపెల్లి సతీష్, బిక్షపతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన గుమస్తా కుటుంబానికి ఆర్థిక సహాయం...

### గుమస్తాల సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న..

జమ్మికుంట, జనవరి 10 (జనం సాక్షి):
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేష్ గత నెల మూడో తేదీన అనారోగ్య కారణంగా మృతి



చెందాడు.గుమస్తాగా విధులు నిర్వహిస్తూ మరణించిన వెంకటేష్ కు గుమస్తాల సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో గుమస్తాలు అందరూ కలిసి అత్తిదారుల సహాయంతో 53,000 యాభై వెయ్యిల రూపాయలు జమ చేసి అట్టి రూపాయలను మృతుడి కూతురైన అన్విత శ్రీ పేరుమీద సుకన్య యోజన పథకం స్కీం నందు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. తనతో పని చేసిన గుమస్తాకు అండగా తాము ఉన్నామని తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతని అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమస్తాల కమిటీ సభ్యులు, అర్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## ఇంటిలోకి దూసుకు వెళ్లిన ఇసుక ట్రాక్టర్

చొప్పదండి, జనవరి10 (జనం సాక్షి):
పట్టణంలోని భూపాలపట్నం రోడ్డులో ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ఇంటిలోకి దూసుకువెల్లి ఇల్లు ధ్వంసమై పెను ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపట్నం రోడ్డులో ప్రతి రోజు సమయాపాలన లేకుండా అడ్డు అదుపు లేకుండా ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు అజాగ్రత్తగా నడుపుతూ భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రోడ్డుమీద వెళ్లాలంటేనే చాలా భయం అవుతుందని తెలిపారు. పట్టణంలో ఇసుక మాఫియా ఏర్పాటు చేసుకొని కొందరు అడ్డు అదుపు లేకుండా ఇసుక దందా చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా అతి వేగంగా వచ్చి భూపాలపట్నం రోడ్డులో ఉన్న చిలుకనూరి లక్ష్మీరాజం ఇంటిలోకి దూసుకు వెళ్లి ఇల్లు ధ్వంసం అయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇసుక ట్రాక్టర్ల మాఫియా విచ్చలవిడిగా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారి, అధికారులు ఇసుక ట్రాక్టర్లను నియంత్రించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ జనవరి 10 (జనం సాక్షి) నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా



ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న బాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి, ఏల్ల గౌడ్, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ దీటీ నరసింహులు ,యూత్ అధ్యక్షులు రంజాన్ నరేష్, షీలా ప్రశాంత్, వుచ్చిడి బాల్ రెడ్డీ,థాడెపు కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి, కొప్పు రమేష్ , కొండయ్య,సీనియర్ నాయకులు ముద్ధం రాజు రెడ్డి, అన్నం శ్రీధర్, బొందుగుల దేవిరెడ్డి, దీటి నర్సింలు, షాదుల్ పాప, మల్లేష్ ,దశరథ్ , మహేందర్, నవీన్,మామిండ్ల అంజనేయులు, పోతారం నవీన్ గౌడ్, కొండయ్య, శ్రీనివాస్ ,బాలెళ్ళు , పోచయ్య, శంకర్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పేల్లి విద్యార్థులకు బంగారు పేతకాలు

ముస్తాబాద్ జనవరి 10( జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం ఎంపీపీ ఎస్ రామ్ రెడ్డి పల్లి విద్యార్థులు రంగోత్సవ సెలబ్రేషన్స్ లో భాగంగా జాతీయ స్థాయిలో నిర్వహించబడ్డ పెయింటింగ్ కాంపిటీషన్లో పాఠశాల నుండి 12 మంది విద్యార్థిని విద్యార్థులు 5 బంగారు 4వెండి3 కాంస్య పథకాలు సాధించారు. ఇందుకు మండల విద్యాధికారి రాజిరెడ్డి విద్యార్థులను మరియు ప్రధానోపాధ్యాయుడు వి . శివ ప్రసాద్ మరియు డి స్రవంతి లను అభినందించారు .



# ఘనంగా మహిళలకు ముగ్గుల పోటీలు

## - విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం



పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) : ఆధునికత పేరుతో హిందూ మహిళల్లో నానాటికి పండగల విశిష్టతలు క్షీణిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం ఆందోళన వెలిబుచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం మాతృశక్తి విభాగం ఆద్వర్యంలో శిశు మందిరం పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సంక్రాంతి సాంప్రదాయాలను పునరుత్తేజపరచడానికి మహిళాశక్తిని జాగృతపరిచి, సుసంపన్నమైన సమాజాన్ని నిర్మించాలన్న ధ్యేయంతో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి పనిచేయడం గొప్ప విషయమన్నారు. కులాలు, వర్గాలు, వర్ణాలకు అతీతంగా హిందూసమాజం సంఘటితంగా ఉండాలని, ముగ్గులోని వివిధ రకాల రంగులవలె హిందూసమాజంలోని అందరూ కలిసి హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ ధర్మాన్ని రక్షించే పవిత్రమైన కార్యం ప్రతి ఇంటిలోని మహిళ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలని పిల్లలకు నేర్పాల్సిన బాధ్యత ప్రతీ తల్లిపై ఉన్నదన్న ఆయన హిందూ ధర్మాన్ని బోధించని కారణంగానే ధర్మం పట్ల పిల్లలకి నిష్ఠ, దేవుని పట్ల భక్తి తగ్గుతున్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనివల్లనే మనకు పండగలపై అవగాహన లోపిస్తున్నదని అన్నారు. సమాజంలో ధర్మాన్ని రక్షించే పర్వదినముగా సంక్రాంతి పండగను జరుపుకోవాలని, ముగ్గుల ద్వారా శారీరక, మానసిక సంతృప్తి మహిళకు కలుగుతుందనన్నారు. హిందూధర్మంలో ప్రతి పండుగకి శాస్త్రీయబద్ధమైన సాంప్రదాయం ఉన్నదని, సంక్రాంతి పర్వదినాన్ని యావత్ హిందూవులంతా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పోటీలలో పాల్గొన్న మహిళలకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి జిల్లా సంయోజిక ఠాగూర్ తారాబాయి, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు విజయ్, ప్రఖండ కార్యదర్శి కొట్టే మహేందర్, మాతృ శక్తి ప్రఖండ సంయోజక కవిత, సత్సంగ ప్రముఖ మంతెన వేదశ్రీ, నాయకులు బొమ్మకంటి రవి, మురళి, జుంజుపల్లి దిలీప్, మణిదీప్, రాజ్ కుమార్, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మహిళా ఉద్యోగులకు డిసిగ్నేషన్ పోస్టుల కేటాయింపు

యైటింక్లయిన్ కాలని జనవరి 10 (జనంసాక్షి) :
ఆర్జీ-2 ఏరియాలోని జీఎం ఆఫీస్, ఓసిపి3 స్టోర్స్, సిహెచ్పిపీ, మేనేజర్ కార్యాలయం, ప్రాజెక్ట్ అధికారి కార్యాలయ విభాగాలలో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు / జనరల్ మజ్దూర్‌లకు సర్ఫేస్‌లో గల 16 డిసిగ్నేషన్‌లలో మహిళా ఉద్యోగాలకు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు కమిటీ కన్వీనర్/ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు కేటాయించారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియాలో ఉన్న ఖాళీలననుసరించి సీనియారిటీ పద్ధతిలో మహిళా ఉద్యోగాలకు డిసిగ్నేషన్ పోస్టులను కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్ఓటుజీఎం మాట్లాడుతూ.....ఈ పోస్టుల కేటాయిపుకు 40 మంది మహిళా ఉద్యోగులు హాజరైనట్లు తెలిపారు. మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంభందిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందన్నారు. పనిలో నైపుణ్యతను పెంపొందిచుకుంటూ నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీజీఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజీఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డా॥ మహిపాల్, సంక్షేమాధికారులు రాజు, అజీజ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బచపన్ పాఠశాలలో మహిళలలకు ముగ్గుల పోటీలు



యైటింక్లయిన్ కాలని జనవరి 10 (జనంసాక్షి) :
పట్టణములోని బచపన్ పాఠశాలలో ఘనంగా శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. ముందుగా నూతన డ్రెస్సులో వచ్చిన చిన్నారులను ఆశీర్వదించి, వివిధ వృత్తుల బొమ్మలను పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఆనంతరం మహిళలలకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధారాణి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతులని, అటువంటి రైతులు ఆనందంగా సంతోషంగా జరుపుకునే పండుగనే సంక్రాంతియని చిన్నారులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా పల్లెల్లో, పట్టణాల్లో ముగ్గుల పోటీలు, హరిదాసు కీర్తనలు, కోడి పందాలు చూడముచ్చటగా ఉండేవని గుర్తు చేశారు. ఇటువంటి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా కనిపించారు. ఆనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలలకు హెచ్ఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది నసీమా బేగం, కావ్య, స్రవంతి, మమత, శ్వేత, సుప్రజ, వాసీమా, శృతి, శ్రావణి, హారికా, అనుషా, రజిత, మాధవీ, రసజ్ఞ, పోషకులు పాల్గొన్నారు.



# సమాజ హితానికి పత్రికలు పనిచేయాలి..

## 'జనంసాక్షి' క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ శ్రీహర్ష..

పెద్దపల్లి, జనంసాక్షి:
సమాజ హితానికి పత్రికలు పనిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 'జనంసాక్షి' కాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పత్రికలు నిలువాలన్నారు.సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.అప్పుడే పత్రికలకు సార్థకత వస్తుందన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ హితానికి వార్తలు రాస్తున్నందకు జర్నలిస్టులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు, పెద్దపల్లి జనంసాక్షి ప్రతినిధి లింగమూర్తి, గోదావరిఖని ఆర్‌సీ ఇంచార్జ్ ఇజయగిరి శ్యాంకుమార్, మంథని ఆర్‌సీ ఇంచార్జ్ మాటేటి కుమారస్వామి, జర్నలిస్టులు మంద మహేందర్‌రెడ్డి, సుల్తానాబాద్ నుంచి శ్రీనివాస్, మంథని ముత్తారం నుంచి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాముని గుండాలను సందర్శించిన ఎమ్మెల్యే..

గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండం రాముని గుండాలలోని స్వయంబుగా వెలిసిన ఆంజనేయస్వామిని దర్శించుకుని.. అక్కడ జరిగే అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్.





## సింగరేణి ఆర్‌జీ-1 సందర్శించిన..

## - చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ బి.ప్రభాకర్..

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్‌జీ-1ను చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, సీసీఎఫ్ కాళేశ్వరం సర్కిల్ డాక్టర్ బి.ప్రభాకర్, పెద్దపల్లి జిల్లా ఫారెస్ట్ అధికారి సి.హెచ్.శివయ్య రామగుండం ఏరియా-1 మేడిపల్లి ఉపరితల గని సందర్శనార్థం బంగ్లాస్ ఏరియాకు వచ్చారు. వారిని ఆర్‌జీ-1 జియం డి.లలిత్‌కుమార్ పుష్పగుచ్చెం అందించి శాలువాతో సత్కరించి..స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముందుగా సి.ఎ. ల్యాండ్‌లో భాగంగా సుమారు 650 హెక్టార్ల విస్తీర్ణంలో గల మేడిపల్లి ఉపరితల గనికి సంబందించిన మ్యాపులను పరిశీలించారు. తదనంతరం మేడిపల్లి ఉపరితల గనిని సందర్శించి మేడిపల్లి వ్యూ పాయింట్ వద్ద నుండి క్వారీ ఓవర్ బర్డెన్ దంపులపైన పెంచిన అటవీ ఏరియాను పరిశీలించారు. కొత్తగూడెంలో వి.కే ఓసిపి ప్రాజెక్ట్ కోసం మేడిపల్లి ఉపరితల గని వద్ద ప్రతిపాదించిన 'ఫారెస్ట్ ల్యాండ్'లను పరిశిలించారు.మేడిపల్లి ఉపరితల గని పరిసరాలలో ఆటవిని విస్తారంగా ఏవిధంగా అభివృద్ధి చేయాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్‌సింగ్, ఎస్టేట్ డిజీఎం కుమారస్వామి, ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఎస్టేట్ మేనేజర్ సాంబశివ రావు, మేనేజర్ మల్లిఖార్జున్‌యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలతో చెలామణి అవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ప్రతిధ్వనించాయి. విద్య యొక్క ప్రాథమిక లబ్ధిదారులైన విద్యార్థులు, అర్హత లేని లేదా సరిగా తయారుకాని ఉపాధ్యాయులు ప్రభావవంతమైన స్థానాలను ఆక్రమించినప్పుడు బాధపడతారు. అలాంటి అధ్యాపకులకు అవసరమైన జ్ఞానం, బోధనా నైపుణ్యాలు మరియు నైతిక గ్రౌండింగ్ లేదు, చివరికి యువ మనస్సులకు అందించబడిన విద్య యొక్క నాణ్యతను రాజీ చేస్తుంది. ఈ లోపం విద్యార్థుల విద్యాపరమైన ఎదుగుదల, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు మరియు సమగ్ర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది, వారి భవిష్యత్తు అవకాశాలను ప్రభావితం చేస్తుంది మరియు బలహీనమైన సమాజానికి దోహదం చేస్తుంది. ఇంకా అధ్యాపకులలో నకిలీ డిగ్రీల విస్తరణ నిజాయితీ లేని సంస్కృతిని పెంపొందిస్తుంది మరియు విద్య యొక్క నైతిక నిర్మాణాన్ని బలహీనపరుస్తుంది.

## గుండెపోటుతో సింగరేణి యువ కార్మికుడు మృతి

### -కాలనిలో విషాధాచాయలు



యైటీంక్లయిన్ కాలని జనవరి 10 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకె. 2 ఇంక్లయిన్‌లో విధులు నిర్వహించే గొల్లపల్లి నరేష్ (32) అనే సింగరేణి యువ కార్మికుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఘటనకు సంబంధించి తోటి ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 7గంటలకు మ్యాన్‌వేపై మస్టరు పడి గనిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడని తెలిపారు. అంతలోనే నరేష్ ఒక్కసారి కుప్పకూలిపోయాడని, ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో తోటి కార్మికులు అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్‌లో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా నరేష్ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించిన వైద్యులు గుండె నొప్పితో అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు యైటింక్లయిన్ కాలనిలో నివాసం ఉంటూ జీడీకె. 2 ఇంక్లయిన్‌లో కోల్‌కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. మృతునికి మూడేళ్ల క్రితం సింగరేణిలో ఉద్యోగం లభించిందని, సంవత్సరన్నర క్రితమే వివాహం జరిగినట్లుగా తెలిసింది. కాగా అంబులెన్స్ రావడంలో ఆలస్యం జరగడం వల్లే నరేష్ మృతి చెందాల్సి వచ్చిందంటూ... తోటి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ప్రతి గనిపై అంబులెన్స్ అందుబాటులో ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ యాజమాన్యం ఈ నిబంధనను అమలుపరచడం లేదని పలురు నాయకులు మండిపడ్డారు. యాజమాన్య బాధ్యతారాహిత్యం కారణంగా సకాలంలో వైద్యం అందక అనేక మంది కార్మికులు మృతి చెందాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతి గనిపై అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నరేష్ మృతిని గని ప్రమాదంగా పరిగణించి మృతుని కుటుంబానికి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కాగా ఈ దుర్ఘటనపట్ల ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హాస్పిటల్ వెళ్లి నరేష్ మృతదేహాన్ని పరిశీలించారు నరేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## రక్షణ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

### -బేస్‌వర్క్‌షాప్ హెచ్ఓడీ జీవీ సత్యనారాయణ



యైటీంక్లయిన్ కాలని జనవరి 10 (జనంసాక్షి) :

సింగరేణిలో విధులు నిర్వహించే సమయంలో రక్షణ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడీ జీవీ సత్యనారాయణ ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం వర్క్‌షాప్ ఆవరణలో అన్ని సెక్షన్‌లలో కార్మికులకు, మహిళా కార్మికులకు హ్యాండ్ గ్లౌజెస్ అందజేసి మాట్లాడారు. వర్క్‌షాప్‌కు వచ్చిన యంత్రాలను సకాలంలో మరమ్మత్తులు చేసి ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మరమ్మత్తులను మనం సరియైన సమయంలో చేసి పంపిస్తేనే బొగ్గు ఉత్పత్తి సమయానికి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ రమేష్, ఐఎన్‌టీయూసీ ఆర్జీ-3, ఎఎల్‌పీ బ్రాంచి సలహాదారులు జక్కుల దామోదర్ రావు, సెక్షన్ ఇంచార్జీ రఘుకుమార్, అనుమట్ల శ్రీనివాస్, మీనుగు మల్లయ్య, కొలిపాక వీరస్వామిలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



పెద్దపల్లి,జనవరి 10 (జనంసాక్షి) : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పర్యవేక్షణలో శుక్రవారం నారాయణస్వామి నగర్ లో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రైనేజీలో మురుగు తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డులో పారిశుధ్యం, క్లోరినేషన్ పనులు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసన్ పల్లి ఎల్లమ్మ, తొగరి తార, కుర్ర లక్ష్మి, రేవల్ల శ్రీనివాస్, అల్క జవాన్ కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో హై స్కూల్ విద్యార్థుల ముందస్తు సంక్రాంతి సంబరాలు







పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం హై స్కూల్ విద్యార్థులు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - రజనీ దేవి దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారు. కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు పెద్ద పండుగను జరుపుకుంటారు. అదే సంక్రాంతి పండుగ అని అన్నారు. సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుంది. కాబట్టి రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశు వులను కూడా పూజిస్తుంటారు. మహిళలు రంగవల్లికలు మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను, దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు తెలిపి, భోగి పండగ, సంక్రాంతి, కనుమ పండగల విశిష్టతను చక్కగా వివరించి, అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీలు వేసిన రంగవల్లులు చూపరులను ఆకర్షించాయి. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా ఏర్పాటు చేసిన భోగి మంటల చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీల బృందం పాటలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకర్షించింది. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ కూడా పిల్లలతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.



## జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఉన్నత విద్యవంతులు

### - మారం తిరుపతి యాదవ్ కు డాక్టరేట్

### - అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యునివర్సిటీ ద్వారా వరించిన డాక్టరేట్

పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :

అమెరికా దేశానికి చెందిన ప్రఖ్యాత విచువల్ యూనివర్సిటీ అయిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వాస్తవ్యులు మారం తిరుపతి యాదవ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక ఎదుగుదల, మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై గత 12 సంవత్సరాల నుండి పరిశోధన, అధ్యయనం చేస్తున్న క్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ ను శుక్రవారం తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రం నందు యూనివర్సిటీ ఛైర్మన్ డా. పి. మాన్యువల్, వైస్ చాన్సలర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జి డా. కె. వెంకటేశన్ గార్ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు. డాక్టరేట్ అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి మారం తిరుపతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఏకలవ్య గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు

ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుమాల గ్రామంలోని ఏకలవ్య గురుకుల జూనియర్ కళాశాల హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజూమ్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించారు. డాక్టర్ సారియా అంజూమ్ మాట్లాడుతూ హాస్టల్‌లోని 133 మంది విద్యార్థులను వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణి చేయడం జరిగిందన్నారు. అవసరమైన విద్యార్థులకు రక్త పరీక్షల కొరకు 18 మంది విద్యార్థులను ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిభిరంలో హెల్త్ అసిస్టేంట్ బాబు, ఏఎన్ఎంలు కమల, భూలక్ష్మి, శ్యామల, శారద, సుమలత పాల్గొన్నారు.



## బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించిన ఎంపీ వంశీ..

గోదావరిఖని, జనంసాక్షి:

స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతీ గదులు,వాష్‌రూమ్స్, భోజనశాల పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాష్‌రూమ్స్ నీటిగా లేకపోవడంతో స్కూల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపి గడ్డం వంశీకృష్ణ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చదువుతో పాటు భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తల్లితండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్‌కు ఉప యోగపడుతారని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్ బాగుంటే దేశం బాగుం టుందన్నారు. ఈ మధ్య ఫుడ్ పాయిజన్ కేసులు పెరిగాయని, అందుకే హాస్టల్స్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు. పిల్లల జీవితం బాగుండాలని పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో హాస్టల్స్‌లో జాయిన్ చేశారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. స్కూల్లో కొన్ని సమస్యలు ఎంపి దృష్టికి తీసుకువచ్చిన స్కూల్ యాజమాన్యం ఎంపి ల్యాడ్స్ నుంచి సహాయ సహకారాలు అందించి సమస్యలు తీరుస్తానని వంశీకృష్ణ హామీ ఇచ్చారు.



# గనిపై అంబులెన్స్ ఉంటే కార్మికుడు బతికేవాడు..

**- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..**





గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడికే.2వ గనిలో ఉదయం ఏడు గంటలకు విధులకు హాజరై హఠాత్తుగా యువ కార్మికుడు మరణించాడు. కోల్‌కట్టర్ యువ కార్మికుడు గొల్లపల్లి నరేష్ కుటుంబానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలే సింగరేణిలో సేఫ్టీ కమిటీలు నిర్వహించుకున్నప్పటికి శు క్రవారం కార్మికునికి ఆరోగ్యం పట్ల ఇవ్వాల్సిన భద్రతను ఇవ్వలేకపోవడంతో గుండెపోటుతో మరణించడం దురదృష్టకరమన్నారు.వ్యక్తిగత భద్రత అంటూ ప్రతి సమయంలో ఊదరగొట్టే సింగరేణి యాజమాన్యం హెల్మెట్ పెట్టుకోకపోతే లెటర్లు ఇచ్చుకుంటూ, బెదిరింపులు చేస్తూ వ్యక్తిగత భద్రత ముఖ్యమని చెప్తున్న సింగరేణి యాజమాన్యం ఒకే దగ్గర నాలుగు గనులు జీడీకే.1,2,2ఏ గనులు ఉన్నప్పటికీ కనీసం ఒక అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచకపోవడం వల్లనే కార్మికుడు మృతి చెందాడని, కార్మికుల ఆరోగ్యం పట్ల యాజమాన్యం ఏవిధంగా ప్రవర్తిస్తుందో దీనితో అర్థమవుతుందని అన్నారు.గని పైన ఫస్ట్ సైడ్ కిట్లు సరిగ్గా లేకపోవడం,అవసరానికి సిపిఆర్‌ఎంఎస్ వంటివి సర్ఫేస్‌లో ఉండేవారికి ట్రైనింగ్ ఇచ్చి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన యాజమాన్యం, ఉత్పత్తి ద్యేయంగా ముందుకు పోతున్నదని విమర్శించారు.
అసలు ప్రతిగనిపైన అంబులెన్స్ ఉండాలని ఒప్పందం ఉన్నప్పటికీ యాజమాన్యం దానిని తుంగలో తొక్కి ఉన్నత అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే వారికి చూపెడుతూ కాలం గడుపుతున్నరాని, అలా కాకుండా ఇప్పటికైనా యాజమాన్యం ఒక్కో తప్పిదం నుండి ఒక్కో గుణపాఠం నేర్చుకోవాల్సి ఉండగా అలా కాకుండా మొద్దు నిద్రనటిస్తూ పోతున్నదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఇటువంటి మరణాలు జరగకుండా ప్రతిగనిపైన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్‌ఎంఎస్ గురించి తెలిసిన వారిని అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలతో కూడిన సంజీవని లాంటి అంబులెన్స్‌ను సైతం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఇంటి నుండే రక్షణ మొదలవ్వాలని చెప్తున్న యాజమాన్యం పని ప్రదేశాల్లోనూ సరైన సౌకర్యాలు కల్పించక పోవడం కార్మిక కాలనీలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడం లేదని సరైన మంచినీరు గాలి వంటివి ఉండకుండా పోవడంతో అనేక రోగాలు వస్తున్నాయని చివరకు ఆసుపత్రికి వెళ్లిన సరైన వైద్యం దొరకకపోవడంతో ఇలాంటి యువ కార్మికులు సైతం రోగాల బారిన పడుతున్నారన్నారు.
అనారోగ్య కారణాలతో గని ఆవరణలో చనిపోయిన గని ప్రమాదంగా గుర్తించడం లేదని కార్మికుడు చనిపోయినప్పుడే నానా రాద్ధాంతం చేయడం మినహా వారి కుటుంబాన్ని అటు యాజమాన్యం గాని ఇటు కార్మిక సంఘాలు గాని పట్టించుకోవడంలేదని దీని కొరకు ఒక దీర్ఘకాలిక ఆలోచనతో సరైన ఒప్పందం చేసుకోవాలని అవసరమైతే అన్ని సంఘాలతో కలిసి చనిపోయిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేసేలా ఒక కమిటీ వేయాలన్నారు. గతంలో ఎప్పుడో చేసుకున్న ఒప్పందాల పరంగా గని ఆవరణలో గనిలో మస్టర్ పడినాక గని లోపల కూడా ఇతరత్రా ఆరోగ్య సమస్యలతో చనిపోయిన కూడా గని ప్రమాదంగానే గుర్తించి అతని కుటుంబానికి తగిన ఆర్థిక సాయం చేసేలా సి అండ్ ఎండి దగ్గర జరిగే స్ట్రక్చరల్ సమావేశంలో ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గణిత అందుబాటులో అంబులెన్స్ ఉంచకపోవడంపై తగిన విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని క్రింది స్థాయిలో కాకుండా పై స్థాయి అధికారులను సైతం శిక్షించినప్పుడే మరోమారు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, బ్రాంచి అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, పిట్ కార్యదర్శి అనబోయిన శంకరయ్య, పెండం సమ్మయ్య, బొంకూరి సురేష్, సానబోయిన సాయి ప్రకాష్, కుమార్, సభ్యులు కార్మికులు పాల్గొన్నారు,



## సమస్యలు వెంటనే పరిష్కరించండి

**- ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ నివాసం ఎదుట ఆశ వర్కర్ల ధర్నా**

వేములవాడ(జనంసాక్షి):
ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం ముందు ఆశ వర్కర్లు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలతో పాటు ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో తమ డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు, జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కాటిరేవుల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ 'ఆది'



వేములవాడ (జనంసాక్షి): వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలోని రేణుక ఎల్లమ్మ వద్ద మహాలక్ష్మి రైతు మిత్ర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు. వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు.తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆనవాయితీని కొనసాగించడం పట్ల సంఘ సభ్యులను అభినందించారు.




## అల్మాస్‌పూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రంగవల్లులు, గాలిపటం ఎగరవేయడం పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయలు విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంబరాలల్లో ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సౌజన్య, నదియా, లాస్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు, నాయకులు



ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిడివో సత్తయ్య, మండల విద్యాధికారి జి. కృష్ణహరి, డిప్యూటి తహశీల్దార్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకలు శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను భోజనాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వంటకాలు ఎలా చేస్తున్నారని వంట చేసే సిబ్బందని అడిగి తెలుసుకొని నాణ్యమైన భోజనాన్ని అందించాలని, శుభ్రత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు, నాయకులు మెండే శ్రీనివాస్‌యాదవ్, గుండాడి రాంరెడ్డి, నంది కిషన్‌లు పాల్గొన్నారు.

## జీడీకే.1వ గనిలో చెక్‌పోస్టు వద్ద లైట్లు ఏర్పాటు చేయండి..

- బొగ్గు కుప్పలను రోడ్డు మూలమలుపుల వద్ద డంపు చేయొద్దు..
- రాత్రి పూట వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా చూడండి..
- సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్..



గోదావరిఖని, జనంసాక్షి: సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వన్ ఇంక్లైన్ చెక్ పోస్టు రోడ్డు వరకు ఉన్న లైట్లు రాత్రులందు సరిగా వెలగడం లేదని, వెంటనే ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేసి వాహన దారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో ఆర్జీ-వన్ యాజమాన్యంను కోరారు. అదేవిధంగా ఈ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు ఉండడం వల్ల రాత్రి పూట భారీ వాహనాలు వచ్చేటివి ఏర్పడడం లేదని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు డంపు చేయకుండ చర్యలు తీసుకోవాలని,ఈ రోడ్డు మీదుగా గోదావరిఖని నుంచి వివిధ కాలనీ లలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు వివిధ గనులకు తమ విధులను నిర్వహించేందుకు వెళ్తారని, అదేవిధంగా ముస్త్యాల, సుందిల్ల మరియు జనగామ గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం గోదావరిఖని కి వెళ్తారని ఆయన పేర్కొన్నారు.రాత్రి పూట వెళ్ళె వారు లైట్ లు లేక పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కనుక యాజమాన్యం స్పందించి ఎల్.ఇ.డి లైట్లు ఏర్పాటు చేసి ఈ రోడ్డు నుంచి వెళ్ళె వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.